దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
శనివారం , 14 - 2 -2026

# తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీకి షాక్

### మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ పార్టీ విజయం






**తొర్రూరు తొలి సమయం ఫిబ్రవరి 13**

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 16 వార్డులు ఉన్నాయి. ఇందులో 9వార్డులను గులాబీ పార్టీ గెలుచుకుంది. 7వార్డులను కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. తద్వారా మున్సిపల్ పీఠాన్ని గులాబీ పార్టీ అధిరోహించబోతోంది. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కూడా ఈ పార్టీ విజయం సాధించడం గమనార్హం. ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి కి ఈ ఫలితాలు ఒకరకంగా షాక్ అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా పార్టీలో ఉన్న అంతర్గత పోరును పరిష్కరించడానికి వారిద్దరు ముందడుగు వేయాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మరియు మూడు సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తాయని హెచ్చరిస్తున్నారు.

# ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంపై గులాబీ జెండా







**తొలి సమయం, వనపర్తి ఫిబ్రవరి 13**

ధనప్రవాహం, ప్రలోభాలను తట్టుకొని పట్టు నిలుపుకున్న నిరంజనుడు హోరాహోరీగా పోరాడిన బి.ఆర్.ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన నిరంజన్ రెడ్డి. మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు బి.ఆర్.ఎస్, సి.పి.ఎం. పార్టీ నుండి గెలిచిన కౌన్సిలర్స్ ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం,ధన ప్రవాహం,ప్రలోభాలకు పాల్పడి విజయం సాధించిందని నైతిక విజయం తమదేనని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ హయాంలో కేవలం 5సీట్లు మాత్రమే కాంగ్రెస్ సాధించిందని నేడు ప్రతిపక్షంగా పోరాటం సాగిస్తూ 8సీట్లలో బి.ఆర్.ఎస్,మిత్రపక్షంగా సి.పి.ఎం పార్టీ 1సీటు మొత్తం 9స్థానాలలో విజయం సాధించడం సంతోషం అని అన్నారు. 4,5,12 సీట్లలో స్వల్ప మెజారిటీతో ఓడిపోయామని,స్వయంగా ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయం వార్డులో గులాబీ జెండా రెపరెపలాడించామని ఓట్లపరంగా ప్రజలలో బి.ఆర్.ఎస్ పార్టీకి ఆదరణ పెరిగిందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో హోరాహోరీగా పోరాడిన అభ్యర్థులకు,శ్రమించిన బి.ఆర్.ఎస్ శ్రేణులకు గౌరవ నిరంజన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మేజర్ గ్రామపంచాయితీలో ఉచిత కంటి పరీక్షలు



**తొలి సమయం, బయ్యారం; ఫిబ్రవరి, 13.**

బయ్యారం గ్రామపంచాయతీలో తినేత్రి ఫౌండషన్ మరియు శంకర్ ఐ . (ఈ. వై. ఈ)హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఉచిత పరీక్షలు చేసుకోవడం జరి గింది. శుక్లాలు వున్న వారికి కంటి అద్దాలు వాడాలని, కొంత మందిని సర్జరీ కోసం ఉచితముగా తీసుకొని వెళ్లడం జరిగింది . మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు ఉచిత క్యాంప్ నిర్వహిం చిన బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,రంజిత్ 14 వార్డు సభ్యురాలు, పెద్దీని శాంతి, వెంకటేశ్వర్ రావు, బయ్యారం మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దిని వెంకటేశ్వర్లు, నందగిరి వెం కటేశ్వర్లు, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరు సూర్య నారాయణ, తగిర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పాత పాల్వంచలో సత్తా చాటిన కొత్వాల





**తొలిసమయం, పాల్వంచ, ఫిబ్రవరి 13 :**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో పాత పాల్వంచలో కొత్వాల తన సత్తా నిరూపించారు. ఈ నెల 11 తేదీన జరిగిన ఎన్నికల్లో పాల్వంచ 46 వ డివిజన్ కొత్వాల సతీమణి విమలా దేవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేశారు. శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో ఆమె తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థిని మహ్మద్ జిలానీ బేగం పై 442 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిని విమలాదేవి కి 1005 ఓట్లు రాగా సిపిఐ అభ్యర్థి మొహ్మద్ జిలానీ బేగంకి 563 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని పరిటాల శ్రీలతకి 367 ఓట్లు వచ్చి మూడవ స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కొత్వాల మేనమామ, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారులు వనమా రాఘవేంద్ర రావు, వనమా రామక్రిష్ణ కుటుంబసభ్యులు కొత్వాలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా విశేషంగా ప్రచారం గావించినప్పటికీ కొత్వాలనే గెలుపు వరించింది. పాల్వంచలో కొత్వాల విమలాదేవిల విజ యోత్సవం46వ డివిజన్ నుండి విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనుబోస్ కళాశాల కౌంటింగ్ కేంద్రం నుండి పాత పాల్వంచలోని వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మిత్రులు కొత్వాల అభిమానులు పాల్గొన్నారు.

# ఎండలను లెక్కచేయని సేవా స్ఫూర్తి

### - గాంధీనగర్‌లో తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి





**తొలి సమయం కొత్తగూడ... 13ఫిబ్రవరి 2026**

కొత్తగూడ గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజల మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్న సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మరోసారి తన సేవా నిబద్ధతను చాటుకున్నారు. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందస్తు చర్యగా గాంధీనగర్ ప్రాంతంలోని తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనులను ఆమె ఆధ్వర్యంలో చేపట్టారు.గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేసి దెబ్బతిన్న పైప్‌లైన్‌ను త్వరితగతిన పునరుద్ధరించారు. దీంతో గాంధీనగర్ ప్రాంత ప్రజలకు సకాలంలో మంచినీటి సరఫరా సజావుగా జరుగుతోంది.గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ నాయకత్వంలో గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణ స్పందనతో ముందుకు సాగుతున్న పంచాయతీ యంత్రాంగం పట్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాభివృద్ధి దిశగా ఇలాంటి చర్యలు మరింత ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# బ్యూటిషన్ కోర్సుతో విద్యార్థులకు ఉపాధి మార్గాలు హెచ్ఎం వేణు మాధవరెడ్డి

**- బ్యూటిషన్ వృత్తి విద్యలో నైపుణ్యాలపై ఇండస్ట్రియల్ పర్యటనకు బస్సులో తరలివెళ్లిన విద్యార్థులు**


**- 13డీటీపీ01, ఇండస్ట్రియల్ విజిట్‌కు బస్సులో తరలి వెళ్లిన విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం**




**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 13:**

బ్యూటిషన్ కోర్సుతో విద్యార్థులకు ఉపాధి మార్గాలు ఉంటాయని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఒకేషనల్ కోర్సులో బ్యూటిషన్ ట్రేడ్ విద్యార్థులు ఖమ్మంలోని రేవతి బ్యూటీ పార్లర్ కు ఇండస్ట్రియల్ విజిట్ కోసం తరలి వెళ్లారు. బ్యూటిషన్ కోర్సు నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఉపాధి మరియు కెరీర్ అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. దీని ద్వారా మేకప్ ఆర్టిస్ట్‌గా, హెయిర్ స్టైలిస్ట్‌గా, బ్రైడల్ ఆర్టిస్ట్‌గా పని చేయవచ్చు లేదా సొంతంగా బ్యూటీ పార్లర్ ప్రారంభించి సొంతంగా రాణించవచ్చున్నారు. విద్యార్థులు వృత్తి విద్య కోర్సులోని బ్యూటిషన్ కోర్సును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యూటిషన్ ఒకేషనల్ టీచర్ బండి సమత, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, వేణు, సుగుణ, ఉదయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువులో పడి గొర్రెల కాపరి మృతి



**తొలి సమయం గూడూరు... 13ఫిబ్రవరి 2026**

గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులగట్టు గ్రామంలో బావిలో పడి మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన కంచ సునీల్ (31), వృత్తిరీత్యా గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నాడు. గురువారం తనకు చెందిన గొర్రెలను మేపుటకు గ్రామ శివారులోని ఊరకుంట చెరువు వద్దకు వెళ్లాడు.మధ్యాహ్నం సమయంలో గొర్రెలు చెరువులో నీళ్లు తాగుతున్న వేళ వాటిని బయటకు తీసుకురావడానికి చెరువులోకి దిగిన సునీల్ ప్రమాదవశాత్తు జారి లోతైన నీటిలో పడిపోయాడు. విషయం గమనించిన గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై చెరువులోకి దిగి అతడిని బయటకు తీశారు. అయితే అప్పటికే సునీల్ మృతి చెందినట్లు గుర్తించారు.మృతునికి భార్య కంచ ఉమా ఫిర్యాదు మేరకు గూడూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# విద్యార్థుల విజయమే లక్ష్యంగా టియుడబ్ల్యూజే సేవా కార్యక్రమం

### ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చదువుతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రేరణ






**తొలి సమయం కొత్తగూడ... 13ఫిబ్రవరి 2026కొత్తగూడ:**

విద్యార్థులు పట్టుదలతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, కష్టపడి సాధన చేస్తే భవిష్యత్తు బంగారమవుతుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు.ఐజేయూ కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్.కె. సల్మాన్ పాషా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ,మం డల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు నెల్లుట్ల భాస్కర్, ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ,గూడూరు మండలం అధ్యక్షులు యకంబ్రం,జిల్లా నాయకులు కరుణాకరరెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరైనారు....శుక్రవారం నాడు కొత్తగూడ మండల ఐజేయు కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు కేవలం వార్తలకే పరిమితం కాకుండా సమాజ సేవలో ముందుండాలని, భవిష్యత్ తరాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నామని తెలిపారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం ద్వారా వారికి ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యమని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చాలని సూచించారు.ఈ సేవా కార్యక్రమం జర్నలిస్టుల సేవాభావాన్ని ప్రతిబింబిస్తోందని, సమాజంలో సానుకూల మార్పుకు మీడియా వర్గాలు కూడా భాగస్వాములు కావాలని పలువురు అభినందించారు.విద్యార్థుల అవసరాలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సామగ్రిని అందించడం జర్నలిస్ట్ సంఘం సేవాభావానికి నిదర్శనమని,,, ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చదువుపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించిందని మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ అభినందించారు...ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసూ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు మహ్మద్ ఎజాస్ అలీ,బొజ్జ సునీల్, ఉబ్బని శ్రీహరి, దామెర అశోక్, బిక్షపతి, దేవేందర్, సుధాకర్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు....